# 2017 వింబుల్డన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేత?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.






## మాదిరి ప్రశ్నలు

1. 2017 జూలై 13న చైనాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త లియు జియవోబో మరణించారు. ఆయనకు నోబెల్ శాంతి బహుమతి ఏ సంవత్సరంలో లభించింది?
1) 2008 2) 2009
3) 2010 4) 2011

2. 2017 జూలైలో 18వ ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా) అవార్డుల ఉత్సవాన్ని ఏ నగరంలో నిర్వహించారు?
1) మాడ్రిడ్ 2) న్యూయార్క్
3) టొరాంటో 4) దుబాయ్

3. 2017 జూలై 15న ప్రతిష్ఠాత్మక వింబుల్డన్ మహిళల సింగిల్స్ టెన్నిస్ టైటిల్‌ను కైవసం చేసుకున్న క్రీడాకారిణి ఎవరు?
1) వీనస్ విలియమ్స్ 2) ఏంజెలిక్ కెర్బర్
3) గార్బిన్ ముగురుజా
4) కరోలిన్ వోజ్నియాకి

4. 2017 మార్చిలో 'సెంటర్స్ ఫర్ మెడికేర్ అండ్ మెడికెయిడ్ సర్వీసెస్'కు సారథిగా నియమితురాలైన భారతీయ అమెరికన్ మహిళ ఎవరు?
1) అంజలి త్రిపాఠి 2) టీనా షా
3) ప్రమీలా జయపాల్
4) సీమా వర్మ

5. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఏ తేదీన నిర్వహిస్తారు?
1) మార్చి 12 2) మార్చి 15
3) ఏప్రిల్ 12 4) ఏప్రిల్ 15

6. గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు (2016)కు ఏ దర్శకుడిని ఎంపిక చేశారు?
1) రామ్ మద్వాని 2) రామ్‌రెడ్డి
3) హేమంత్‌రావు
4) రాజేంద్రసింగ్ బాబు

7. 2017 మార్చిలో అమెరికాలో ప్రతిష్ఠాత్మక 'రీజెనెరాన్ సైన్స్ టాలెంట్ సెర్చ్' పోటీలో మొదటి స్థానంలో నిలిచిన భారతీయ అమెరికన్ టీనేజర్ ఎవరు?
1) ఇంద్రాణి దాస్ 2) అర్జున్ రమణి
3) అర్చనా వర్మ 4) వృందా మదన్

8. కింది వాటిలో ప్రస్తుతం ఏ దేశానికి మహిళా ప్రధానమంత్రి లేరు?
1) నార్వే 2) బంగ్లాదేశ్
3) యునైటెడ్ కింగ్‌డమ్
4) నెదర్లాండ్స్

9. బ్రిటన్‌కు చెందిన 'టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్' (టీహెచ్ఈ) ఇటీవల ప్రకటించిన ఉత్తమ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 8వ ర్యాంక్ సాధించిన భారత విద్యాసంస్థ ఏది?
1) భారతీయార్ యూనివర్సిటీ, కోయంబత్తూర్
2) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, బెంగళూరు
3) జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, న్యూఢిల్లీ
4) విశ్వభారతి యూనివర్సిటీ, కోల్‌కతా

10. ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని (వరల్డ్ కిడ్నీ డే) ఏ రోజున నిర్వహిస్తారు?
1) జనవరి రెండో గురువారం
2) ఫిబ్రవరి రెండో గురువారం
3) మార్చి రెండో గురువారం
4) ఏప్రిల్ రెండో గురువారం

11. ఆర్.బి.ఐ డిప్యూటీ గవర్నర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
1) సుభాష్ గార్గ్ 2) శక్తికాంత దాస్
3) మైకేల్ పాత్రా 4) బి.పి. కనుంగో

12. భారత ప్రభుత్వం.. బ్రిటిష్ విధానానికి అనుగుణంగా ఏప్రిల్ – మార్చి ఆర్థిక సంవత్సరాన్ని ఎప్పుడు ఆమోదించింది?
1) 1857 2) 1867
3) 1877 4) 1887

13. కోర్టు ధిక్కార కేసులో జస్టిస్ సి.ఎస్. కర్ణన్‌కు సుప్రీంకోర్టు అరెస్ట్ వారంట్ జారీ చేసింది. ఆయన ఏ హైకోర్టుకు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు?
1) ఢిల్లీ హైకోర్టు 2) కలకత్తా హైకోర్టు
3) పాట్నా హైకోర్టు
4) గుజరాత్ హైకోర్టు

14. ఏప్రిల్–మార్చి ఆర్థిక సంవత్సర విధానానికి స్వస్తి పలికి, జనవరి – డిసెంబర్ ఆర్థిక సంవత్సరానికి మారాలని సూచించిన ఆర్థిక వ్యవహారాల స్థాయి సంఘానికి నేతృత్వం వహించిందెవరు?
1) మల్లికార్జున్ ఖర్గే 2) పి. చిదంబరం
3) సచిన్ పైలట్ 4) వీరప్ప మొయిలీ

15. న్యూయార్క్‌లో ఇటీవల నిర్వహించిన వేలంలో ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవివర్మ వేసిన ఏ చిత్రం రూ. 11 కోట్లకు అమ్ముడుపోయింది?
1) శకుంతల 2) అహల్య
3) దమయంతి 4) సరస్వతి

16 ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల సమావేశమైన మార్టిన్ లండ్‌స్టెడ్ ఏ కంపెనీకి ప్రెసిడెంట్, సీఈవోగా ఉన్నారు?
1) ఫోర్డ్ 2) వోల్వో
3) జనరల్ మోటార్స్
4) టయోటా

17. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఈఐయూ) నివేదిక ప్రకారం ప్రపంచంలో నివాసయోగ్యమైన అత్యంత చౌక నగరం?
1) అల్మటి, కజకిస్తాన్
2) లాగోస్, నైజీరియా
3) కరాచీ, పాకిస్తాన్
4) బుకారెస్ట్, రుమేనియా

18. ఎకనమిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ సర్వే ప్రకారం భారత్‌లో అత్యంత చౌక అయిన నగరం ఏది?
1) చెన్నై 2) ముంబై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ

19. ప్రపంచంలో అత్యంత ఖరీదైన నగరం ఏది?
1) హాంగ్‌కాంగ్ 2) సింగపూర్
3) జ్యూరిచ్ 4) కోపెన్‌హగెన్

20. షౌకతాలీ సోధున్ ఇటీవల భారత్‌లో పర్యటించారు. ఆయన ఏ దేశానికి వైస్ ప్రైమ్ మినిస్టర్?
1) అజర్‌బైజాన్ 2) మాల్దీవులు
3) ఆర్మీనియా 4) మారిషస్

21. ప్రముఖ బహుళజాతి ఉత్పత్తి సంస్థ వోల్వో ఏ దేశానికి చెందింది?
1) స్వీడన్ 2) నార్వే
3) నెదర్లాండ్స్ 4) జర్మనీ

22. కె.సి.కె అంతర్జాతీయ అవార్డులను ఏ రంగంలో విశిష్ట కృషి చేసిన వారికి ప్రదానం చేస్తారు?
1) చలనచిత్ర రంగం
2) పత్రికా రంగం 3) సామాజిక సేవ
4) ప్రజాసేవ

23. ఫోర్బ్స్ 'ప్రపంచ బిలియనీర్లు-2017' జాబితాలో ముకేశ్ అంబానీకి ఏ స్థానం లభించింది?
1) 31 2) 41 3) 33 4) 43

24. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితాలో రెండో స్థానాన్ని పొందిన వారెన్ బఫెట్ ఏ సంస్థకు అధిపతి?
1) అమెజాన్ 2) ఒరాకిల్
3) వెరైజాన్ 4) బెర్క్‌షైర్ హతవే

25. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో 26వ స్థానం దక్కించుకున్న భారతీయ మహిళ ఎవరు?( ఈ జాబితాను 2017 మార్చిలో విడుదల చేశారు)
1) కిరణ్ మజుందార్ షా
2) చందా కొచ్చర్ 3) సావిత్రి జిందాల్
4) అరుంధతీ భట్టాచార్య

26. ఫార్చ్యూన్ 'ప్రపంచంలోని 50 మంది గొప్ప నాయకుల' జాబితాలో అగ్రస్థానం ఎవరికి లభించింది?
1) థియో ఎప్‌స్టిన్ 2) జాక్ మా
3) పోప్ ఫ్రాన్సిస్ 4) మెలిండా గేట్స్

27. ఇంటర్నెట్ సంస్థ టికోనా నెట్‌వర్క్స్‌కు చెందిన 4జీ వ్యాపారాన్ని రూ. 1,600 కోట్లకు కొనుగోలు చేసిన సంస్థ ఏది?
1) వొడాఫోన్ 2) ఎయిర్‌టెల్
3) రిలయన్స్ జియో 4) బీఎస్ఎన్ఎల్

28. 'స్టేట్ ఆఫ్ ది ఇయర్' పురస్కారాన్ని ప్రముఖ టీవీ చానల్ 'సీఎన్‌బీసీ టీవీ18' ఏ రాష్ట్రానికి ప్రదానం చేసింది?
1) మహారాష్ట్ర 2) తెలంగాణ
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

29. 2017 మార్చి 28, 29 తేదీల్లో జీ-20 ఫ్రేమ్‌వర్క్ వర్కింగ్ గ్రూప్ (ఎఫ్‌డబ్ల్యూజీ) సమావేశాలకు ఆతిథ్యమిచ్చిన నగరం ఏది?
1) పనాజి 2) న్యూఢిల్లీ
3) వారణాసి 4) భోపాల్

30. 2017 మార్చిలో అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ మేగజైన్ 'బ్యారన్స్', 'వరల్డ్ 30 బెస్ట్ సీఈవోస్' జాబితాను విడుదల చేసింది. దీనిలో చోటు దక్కించుకున్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎండీ ఎవరు?
1) దీపక్ పరేఖ్ 2) రానా కపూర్
3) ఆదిత్య పూరి 4) దీపక్ మిత్రా

31. భారత క్రికెట్ జట్టు ఇటీవల బోర్డర్–గవాస్కర్ ట్రోఫీని ఏ దేశాన్ని ఓడించి కైవసం చేసుకుంది?
1) వెస్టిండీస్ 2) ఇంగ్లండ్
3) న్యూజిలాండ్ 4) ఆస్ట్రేలియా

## జీ-20

ప్రపంచంలోని 20 అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల కూటమే జీ-20 లేదా గ్రూప్ ఆఫ్ ట్వంటీ. ఇది 1999లో ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్ల సమావేశంగా ఏర్పడింది. అయితే 2008లో ఏర్పడిన ఆర్థిక మాంద్యం తర్వాత ఇది దేశాధినేతల శిఖరాగ్ర సదస్సుగా రూపాంతరం చెందింది. ఈ వేదికలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలోని ముఖ్యమైన అంశాలను చర్చిస్తారు. జీ-20లో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, భారత్, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణ కొరియా, దక్షిణాఫ్రికా, టర్కీ, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా దేశాలతో పాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ) సంస్థకు కూడా సభ్యత్వం ఉంది. జీ-20 దేశాలు.. ప్రపంచంలో మూడింట రెండింతల జనాభా కలిగి ఉన్నాయి. ప్రపంచ జీడీపీలో 85శాతం, ప్రపంచ వాణిజ్యంలో 80శాతం వాటా కలిగి ఉన్నాయి.

జీ-20 తొలి శిఖరాగ్ర సదస్సును 2008 నవంబర్‌లో అమెరికా రాజధాని వాషింగ్టన్ డి.సి.లో నిర్వహించారు.

## 12వ జీ-20 సదస్సు

12వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2017 జూలై 7, 8 తేదీల్లో జర్మనీలోని హాంబర్గ్ నగరంలో నిర్వహించారు. ఈ సదస్సుకు సౌదీ అరేబియా రాజు సల్మాన్ మినహా మిగతా సభ్యదేశాల దేశాధినేతలు లేదా ప్రభుత్వ నేతలు హాజరయ్యారు. సౌదీ అరేబియా తరపున ఆ దేశ మంత్రి ఇబ్రహీం అబ్దుల్ అజీజ్ అల్–అసఫ్ పాల్గొన్నాడు. సభ్య దేశాల నాయకులతోపాటు గినియా, నెదర్లాండ్స్, నార్వే, సెనెగల్, సింగపూర్, స్పెయిన్, స్విట్జర్లాండ్, వియత్నాం దేశాల నేతలు కూడా అతిథులుగా పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ సంస్థల అధిపతులు కూడా హాంబర్గ్ సదస్సులో పాల్గొనడం విశేషం. వీరిలో ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ఆహార వ్యవసాయ సంస్థ, అంతర్జాతీయ కార్మిక సంస్థ, ప్రపంచ వాణిజ్య సంస్థ, ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనమిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థల అధిపతులున్నారు.

హాంబర్గ్ సదస్సులో నేతలు ప్రధానంగా ఉగ్రవాదంపై చర్చించారు. ఉగ్రవాద స్థావరాలను సమూలంగా నిర్మూలించాలని, వాటికి నిధులు, ఆయుధాల సరఫరాను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదానికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని, నిఘావర్గాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవాలని ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ఉగ్రవాదంపై తన గళాన్ని వినిపించారు. ఉగ్రవాదులను ప్రోత్సహిస్తున్న దేశాలపై గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాద నిర్మూలన కోసం మోదీ 11 అంశాల కార్యాచరణ అజెండాను సదస్సులో ప్రతిపాదించారు.

ఉగ్రవాద వ్యతిరేక పోరాటంతోపాటు వాతావరణ మార్పులు, ప్రపంచ వాణిజ్యం, వలసల సమస్య, పెట్టుబడులు తదితర కీలకాంశాలపై సభ్యదేశాల నేతలు చర్చించారు. వాతావరణ మార్పులు తప్ప మిగిలిన కీలకాంశాలపై సభ్యదేశాలు ఏకాభిప్రాయాన్ని సాధించగలిగాయి. వాతావరణ మార్పులపై కుదిరిన పారిస్ ఒప్పందాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యతిరేకిస్తున్నారు. హాంబర్గ్ జీ-20 సదస్సు సందర్భంగా ఐదు బ్రిక్స్ దేశాధినేతల అనధికార సమావేశం కూడా జరిగింది. ఈ సందర్భంగానే ప్రధాని మోదీ.. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. సదస్సుకు హాజరైన వివిధ దేశాధినేతలతో విడివిడిగా ద్వైపాక్షిక చర్చలు కూడా జరిపారు.

### జీ-20 సదస్సులు

| సంవత్సరం | ఆతిథ్యనగరం | దేశం |
|---|---|---|
| 2008 నవంబర్ | వాషింగ్టన్ డి.సి | అమెరికా |
| 2009 ఏప్రిల్ | లండన్ | యు.కె. |
| 2009 సెప్టెంబర్ | పిట్స్‌బర్గ్ | అమెరికా |
| 2010 జూన్ | టొరంటో | కెనడా |
| 2010 నవంబర్ | సియోల్ | ద.కొరియా |
| 2011 నవంబర్ | కేన్స్ | ఫ్రాన్స్ |
| 2012 జూన్ | లాస్‌కబోస్ | మెక్సికో |
| 2013 సెప్టెంబర్ | సెయింట్ పీటర్స్‌బర్గ్ | రష్యా |
| 2014 నవంబర్ | బ్రిస్బేన్ | ఆస్ట్రేలియా |
| 2015 నవంబర్ | అంతాల్యా | టర్కీ |
| 2016 సెప్టెంబర్ | హాంగ్‌జూ | చైనా |
| 2017 జూలై | హాంబర్గ్ | జర్మనీ |

**13వ జీ-20 శిఖరాగ్ర సదస్సును 2018లో అర్జెంటీనా రాజధాని బ్యూనిస్ ఎయిర్స్‌లో నిర్వహించనున్నారు.**

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 3 | 4) 4 | 5) 2 |
| 6) 3 | 7) 1 | 8) 4 | 9) 2 | 10) 3 |
| 11) 4 | 12) 2 | 13) 2 | 14) 4 | 15) 3 |
| 16) 2 | 17) 1 | 18) 3 | 19) 2 | 20) 4 |
| 21) 1 | 22) 2 | 23) 3 | 24) 4 | 25) 4 |
| 26) 1 | 27) 2 | 28) 4 | 29) 3 | 30) 3 |
| 31) 4 | | | | |